తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాద్రాద్రి భువనగిరి

సోమవారం 25 మే 2026 | పేజీలు : 8

Follow :






## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేయాలి: కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్లగొండ ప్రతినిధి,మే 24,(జనంసాక్షి):** నల్లగొండ జిల్లా లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో మిల్లులకు తరలించి, కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా ధాన్యం నిల్వ లేకుండా వారం రోజుల్లో అన్ని కేంద్రాలను క్లోజ్ చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.ఆదివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రలతో కలిసి రబీ ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క తో పాటుమంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివిధ జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన కలెక్టర్ బి. చంద్రశేఖర్, ముందుగా సిద్ధం చేసిన కార్యాచరణ ప్రణాళిక ప్రకారం రానున్న 6 నుంచి 7 రోజుల్లో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు. ప్రతిరోజూ కొనుగోళ్లను పర్యవేక్షిస్తూ, సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహించి, మిల్లుల వద్ద వెంటనే ధాన్యం అన్‌లోడింగ్ జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి వివరించారు.అనంతరం జిల్లా అధికారులతో జరిగిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు.

మిల్లర్లు ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే దించుకోవాలని, ఏ కేంద్రంలోనూ ధాన్యం పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. అలాగే ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేసి రైతుల ఖాతాల్లో త్వరగా డబ్బులు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలో అత్యధికంగా వరి పండించిన రాష్ట్రంగా తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని, ఇంకా 8.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. అధికారులు వెంటనే కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.మిల్లర్లు, ట్రేడర్లు తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని సూచించారు. వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వ లేకుండా పూర్తి స్థాయిలో కొనుగోళ్లు ముగించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, అదనపు ఎస్పీ రమేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, డీఎం రాంపతి, మార్కెటింగ్ ఏడీ ఛాయాదేవి తదితర అధికారులు పాల్గొన్నారు.

## నల్గొండ డాక్టర్ సెల్ జిల్లా చైర్మన్‌గా డాక్టర్ ఫణి కుమార్ నియామకం




**నల్లగొండ ప్రతినిధి, మే24,(జనంసాక్షి):** నల్గొండ జిల్లాకు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ చకిలం ఫణి కుమార్‌కు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డాక్టర్ సెల్ మెడికల్ ట హెల్త్ విభాగంలో కీలక బాధ్యతలు దక్కాయి. ఆయనను నల్గొండ డాక్టర్ సెల్ జిల్లా చైర్మన్‌గా నియమిస్తూ పీసీసీ నాయకత్వం అధికారిక నియామక పత్రాన్ని అందజేసింది.డాక్టర్ చకిలం ఫణి కుమార్ వైద్య రంగంలో విశేష అనుభవం కలిగి ఉండగా, పార్టీ ఆయన సేవలను గుర్తించి ఈ బాధ్యతలను అప్పగించింది.ఈ సందర్భంగా డాక్టర్ ఫణి కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు, వైద్య రంగ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ నియామకంపై కాంగ్రెస్ శ్రేణులు మరియు ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### త్రీఫేస్ కరెంటు లేక ఆయిల్ ఫామ్ రైతులు తీవ్ర ఇబ్బందులు



**అడ్డగూడూర్/మే 24(జనంసాక్షి)** అడ్డగూడూరు మండల పరిధిలోని ధర్మారం ఫీడర్ లో మూడు రోజులుగా త్రీఫేస్ (నీళ్ల కరెంటు) వ్యవసాయ మోటర్లు పొసే కరెంటు లేక లక్ష్మీదేవికాల్వ గ్రామ ఫామ్ ఆయిల్ రైతులు తోటకు నీరు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్తు మండల అధికారికి ఫోన్ చేయగా అధికారి ఫోన్ ఎత్తకపోవడం వలన రైతులు ఆందోళనకు చెందుతున్నారు. సంబంధింత అధికారులు ట ప్రజాప్రతినిధులు త్రీఫేస్ కరెంటు వచ్చే విధంగా చేయాలని లక్ష్మీదేవికాలువ ఆయిల్ ఫామ్ రైతులు పొన్నాల వెంకటేశ్వర్లు, నక్క అబ్బయ్య, నక్క వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక డ్రైవ్ - “నాఖా బందీ”

**హలియా మే 24 జనంసాక్షి:** న ల్గొండ జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్ గారి ఆదేశాల మేరకు, మిర్యాలగూడ డీఎస్పీ శ్రీ కె. రాజశేఖర రాజు గారి పర్యవేక్షణలో ఈ రోజు హాలియా పట్టణంలో ప్రత్యేక ట్రాఫిక్ డ్రైవ్ “నాఖా బందీ” నిర్వహించబడింది. హాలియా సీఐ శ్రీ డి. సతీష్ రెడ్డి ఎస్సై సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు .పోలీసులు పట్టణంలోని ముఖ్య రహదారులు, క్రాస్‌రోడ్లు మరియు బాంధవ ప్రాంతాల్లో మిగతా 2లో



## చండూరులో కత్తిపోట్ల కలకలం..

### ఇద్దరు యువకుల మధ్య ఘర్షణ, ఒకరికి తీవ్ర గాయాలు..!





**చండూరు, మే 24 (జనంసాక్షి)** నల్గొండ జిల్లా చండూరు పురపాలక సంఘం పరిధిలో ఆదివారం ఇద్దరు యువకుల మధ్య చెలరేగిన ఘర్షణ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. పట్టణ కేంద్రంలో ఇద్దరు యువకులు ఒకరిపై ఒకరు కత్తులతో దాడి చేసుకోవడంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది.పోలీసులు మరియు స్థానికుల కథనం ప్రకారం.. చండూరు పట్టణంలో ఇద్దరు యువకుల మధ్య ఏదో విషయమై తీవ్రమైన గొడవ జరిగింది. ఈ క్రమంలో వివాదం ముదరడంతో “నాగిళ్ళ నరేష్” అనే యువకుడు ఆగ్రహంతో ఊగిపోతూ.. దోటి శివ” అనే మరో యువకుడిపై కత్తితో విచక్షణారహితంగా దాడికి దిగాడు. ఈ దాడిలో శివ శరీరంపై కత్తితో తీవ్రమైన గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే చండూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. గొడవకు కారణమైన యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.తీవ్రంగా గాయపడిన బాధితుడు శివను పోలీసులు తక్షణ చికిత్స నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘర్షణకు గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

## మంటగలిసిన మాతృత్వం

### ఆడబిడ్డను కనీ నిర్మాణస్య ప్రాంతంలో విసిరేసిన వైనం



**నందిపేట్ మే 24 జనంసాక్షి :** మాతృత్వం మంట కలిసింది.. ఆడబిడ్డను కనీ నిర్మాణస్య ప్రాంతంలో విసిరేసిన వైనం నందిపేట మండల కేంద్ర రాజ్ నగర్ దుబ్బ రెహిమానియా మజీద్ ప్రాంతం హనీ రెస్టారెంట్ వెనకాల కాళీ ప్రాంతంలో అప్పుడే పుట్టిన పసికందును కర్కశంగా మండుటెండలో విసిరేసి వెళ్లడం జరిగింది. వివరాల్లోకి వెళితే మెయిన్ రోడ్డు లో గల పాత హనీ రెస్టారెంట్ వెనకాల కాళీ ప్రాంతంలో పసికందును ఘర్కశంగా విసిరేశారు. స్థానిక చిన్నపిల్లలు క్రికెట్ ఆడదామని గేటు పైనుంచి ఆ నిర్మాణస్య ప్రాంతంలో వెళ్లేసరికే అక్కడ ఒక పసి గుడ్డు ఏడుపులు విని వెంటనే అసిఫాన్ అనే బాలుడు వాళ్ళ అమ్మ నాన్నకు తెలపడంతో వెంటనే వాళ్లు ఆ పసి గుడ్డును హాస్పిటల్కు తీసుకెళ్లడం జరిగింది. అయినా పరిస్థితి విషమించడంతో హాస్పిటల్లో ఆ పసి గుడ్డు మరణించడం జరిగింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఏది ఏమైనా ఆడపిల్ల అనే నెపంతోనో.. లేదా అక్రమ సంబంధమో.. తెలియదు కానీ అభం శుభం తెలియని ఆ చిన్నారిని మండుటెండలో విశ్రేయడం మాతృత్వానికే మచ్చ అని ఇటువంటి చర్యకు పాల్పడిన వారిపై కఠినంగా చర్య తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**15 ఏండ్ల తరువాత మళ్ళీ కలిసిన 2010-11 టెన్త్ క్లాస్ బ్యాచ్ స్నేహం**

**కాలం మారింది.. వయసు పెరిగింది.. కానీ 'స్నేహం' మాత్రం అక్కడే ఆగింది!**



**మోటకొండూరు, మే 24 (జనంసాక్షి):** భూమి గుండ్రంగా ఉందో లేదో తెలియదు కానీ.. సరిగ్గా 15 ఏళ్ల క్రితం విడిపోయిన స్నేహాలు మాత్రం మళ్లీ ఒకే చోట కలిశాయి. మోట కొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం మానసా విద్యా మందిర్ ఉన్నత పాఠశాలకు చెందిన 2010-11 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం అత్యంత కోలాహలంగా, భావోద్వేగాల మధ్య జరిగింది. మొదటగా బ్యాచ్ లో రోడ్డు ప్రమాదంలో మరణించిన మిత్రులు కంది శశిధర్ రెడ్డి, రావుల నాగరాజు ల చిత్ర పటాలకు పులమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మౌనం పాటించారు. అనంతరం నాటి ఉపాధ్యాయులు విద్యార్థులంత కలిసి జ్యోతి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు. 15 సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత క్లాస్‌మేట్స్ అందరూ ఒకే వేదికపైకి రావడంతో స్కూల్ రోజులు మళ్లీ కళ్లముందు కదలాడాయి. ఈ సమ్మేళనంలో విశేషం ఏమిటంటే.. ఎవరి జీవితాల్లో వాళ్లు ఉద్యోగాలు, వ్యాపారాలు, పెళ్లిళ్లతో బిజీగా ఉండి, సమాజంలో రకరకాల హోదాల్లో ఉన్నప్పటికీ.. ఇక్కడ మాత్రం అవన్నీ పక్కన పెట్టేశారు. మళ్లీ పాత రోజుల్లోకి వెళ్లిపోయి ఒకరినొకరు పేరు పేరునా పిలుచు కుంటూ.. ఆనాటి అల్లరి పనులు, క్లాస్ లీడర్ల గొడవలు, బెంచ్ వెనుక దాక్కుని తిన్న లంచ్ బాక్సుల జ్ఞాపకాలను నెమరువేసు కున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను స్మరించు కుంటూ, ఈ స్నేహం జీవితాంతం ఇలాగే కొనసాగాలని మిత్రులందరూ ఒకరికొకరు హత్తుకుని ప్రతినబూనారు. గత జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ, ఏరా, ఒరేయ్ అనే పిలుపులతో మళ్ళీ చిన్న పిల్లలు గా మారిపోయి, జ్ఞాపకాల గుర్తుల కోసం సెల్ఫీలు దిగుతూ రోజంతా ఎంతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నిమ్మ శేఖర్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు సామ భూపాల్ రెడ్డి,బిఏంఅర్ఎస్ అధినేత బొప్పిడి మల్లారెడ్డి,కరస్పాండ్ రాఘవేందర్ రెడ్డి ,ఎండీ మధార్, వెంకటేశం, సంతోష్, ఆనంద్,లత,నిర్మల,పూర్వ విద్యార్థులు రమేష్ రెడ్డి,లింగస్వామి, నాగరాజు, సతీష్, ఫయాజ్,సాయి, భగవాన్ రెడ్డి, నవీన్,పవన్,మదు, శశి, శ్రీకాంత్, లత, కల్యాణి, శ్రీలత,సోని, అఖిల, సౌజన్య, మౌనిక,శ్రీలత,తదితరులు పాల్గొన్నారు...



# ప్రత్యేక డ్రైవ్ - "నాఖా బందీ"

విస్తృత తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు ఉల్లంఘించినవి వారిలో 12 నెంబర్ ప్లేట్ లేకుండా నడిపిన వాహనాలను స్వాధీనం చేసి, సంబంధిత వాహనదారులపై చలానాలు విధించినట్లు అధికారులు తెలిపారు. అలాగే హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, వాహన పత్రాలు లేకపోవడం, అతివేగంగా వాహనాలు నడపడం వంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టినట్లు పేర్కొన్నారు. పోలీసుల సూచన ప్రకారం, ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, హెల్మెట్ ధరించి, సరైన పత్రాలతోనే వాహనాలు నడపమని, రోడ్డు భద్రతకు సహకరించాలని అన్నారు.




# రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**వలిగొండ, మే 24(జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలని రెడ్డి సంఘం వలిగొండ మండల అధ్యక్షుడు గూడూరు జంగారెడ్డి ప్రధాన కార్యదర్శి జక్క సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో రెడ్డి సంఘం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని కులాలకు కార్పొరేషన్ లు ఉన్నట్లే రెడ్డి కులస్తులకు కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. మండలంలో రెడ్డి సంఘం సభ్యులు తమ గ్రామాల్లో సభ్యత్వాలను త్వరగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో పైళ్ల రాజ వర్ధన్ రెడ్డి, పనుమటి మమత, పాశం సత్తిరెడ్డి, జక్క జంగారెడ్డి, సోలిపురం సాగర్ రెడ్డి, మెట్టు కొండల్ రెడ్డి, ఫైళ్ళ మల్లారెడ్డి, మన్నెం వెంకట్ రెడ్డి, భీమిడి వెంకటరెడ్డి, అనంతరెడ్డి, సంజీవరెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# కురుమ గూడెం ఎలా ఏర్పడింది...?

# గణం వారి వంశ చరిత్ర..

**కురుమల చరిత్ర, సాంప్రదాయాలు పై పుస్తకావిష్కరణ కార్యక్రమం**




**సంస్థాన్ నారాయణ పురం మే 24 (జనంసాక్షి):** సంస్థాన్ నారాయణపురం మండలంలోని కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కురుమ గూడెం ఆవిర్భావ చరిత్ర, అక్కడి చెరుకుపల్లి వంశీయుల ఇంటిపేరు "గణం"గా ఎలా మారిందనే విశేషాలతో పాటు కురుమల ఆచారాలు, సాంప్రదాయాలు, సామాజిక జీవన విధానంపై బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహ కురుమ రచించబడిన ప్రత్యేక పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ 50 వ జన్మదిన వేడుకల సందర్భంగా ఈ నెల 26 వ తేదీ మంగళవారం రోజున జైహింద్ ఫంక్షన్ హాల్లో నిర్వహించబడుతుంది. ఈ పుస్తకావిష్కరణ సభకు ప్రొఫెసర్లు, మేధావులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి మరియు యువజన సంఘాల నాయకులు హాజరై ప్రసంగించనున్నారు. కురుమ సమాజ చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించే ఉద్దేశంతో ఈ పుస్తకం రచించడం జరిగింది. అందువల్ల సమాజంలోని ప్రముఖులు, యువత, విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కార్యక్రమ నిర్వాహకులు గణం నర్సింహ కురుమ విజ్ఞప్తి చేశారు.



# మానసిక వికలాంగులకి మెరుగైన సేవలు అందించాలి

**సీనియర్ సివిల్ కోర్టు జడ్జీ జి.సబిత**

**వలిగొండ, మే 24( జనంసాక్షి )**
మండల లీగల్ సర్వీస్ అథారిటీ రామన్నపేట ఆధ్వర్యంలో మండలంలోని టేకుల సోమారం గ్రామంలో గల సాధన మానసిక వికలాంగుల ఆశ్రమాన్ని రామన్నపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ మానసిక వికలాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు, వారికి అందిస్తున్న సేవలు, సంరక్షణ విధానాలపై ఆరా తీసి పరిశీలించారు. వారికి నాణ్యతతో కూడిన భోజనం, పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం ఆశ్రమంలోని రిజిస్టర్లు, సంబంధిత డాక్యుమెంట్లు పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ఇంచార్జ్‌లు మీనాక్షి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. అలాగే వలిగొండలోని శాంతి నిలయం ఆశ్రమాన్ని కూడా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు.

# అభివృద్ధి, సంక్షేమంపై పాలన

**కనగల్లు, మే 24 (జనంసాక్షి)**
భారతదేశంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాలలో అభివృద్ధి సంక్షేమంపై పాలన కొనసాగిస్తుందని బిజెపి జిల్లా పార్టీ మాజీ అధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేరేలి చంద్రశేఖర్ తెలిపారు. ధర్వేశిపురం లో కార్యకర్తలతో ముఖాముఖి మాట్లాడుతూ బీజేపీ పాలన అంటేనే గ్రామ స్వరాజ్యం గ్రామ ల సర్వోముఖ అభివృద్ధిని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సంవత్సరానికి 100 రోజుల ఉపాధి పనులు ఉండేవని మోడీ నాయకత్వంలో 100 రోజుల నుంచి 125 రోజులు పెంచి పనికి తగ్గ కూలీ వేతనం కల్పించి పెండింగు లేకుండా కూలీల ఖాతాలు జమ చేస్తుందని గుర్తు చేశారు. కూలీలకు, రైతులకు, వ్యవసాయ రంగానికి అనుకూలమైన పనులను గుర్తించి చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆయన వెంట రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పిండి పాపిరెడ్డి మండల అధ్యక్షులు బిక్షం, మండల ప్రధాన కార్యదర్శులు దాసరి వెంకన్న పంతంగి సైదులు, నీలకంఠ వెంకన్న, తిరందాసు కనకయ్య, బైరగోని శేఖర్ మాధవని ఏడుకొండలు, చెనగోని యాదగిరి, పల్లెగోని సైదులు, బూత్ అధ్యక్షులు ఉన్నారు.



# శివన్నగూడ సర్పంచ్ నిజాయితీ పాలనపై కుట్రపూరిత విషప్రచారం?

○ రాజకీయ లబ్ధి కోసమే అక్రమ వెంచర్ల నాటకమా?

○అవినీతిని అడ్డుకున్నందుకే కక్షసాధింపు??.. మద్దతుగా గ్రామ ప్రజలు

**మర్రిగూడ, మే 24 (జనంసాక్షి)**

శివన్నగూడ గ్రామంలో ప్రస్తుత సర్పంచ్ అందిస్తున్న అవినీతి రహిత, పారదర్శక పాలనను జీర్ణించుకోలేక, కొందరు స్వార్థపరులు రాజకీయ రంగు పులిమి కుట్రపూరితమైన విషప్రచారానికి తెరలేపారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

గ్రామంలో గతంలో కొందరు వ్యక్తులు పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని నమ్మబలికి అమాయక ప్రజలను మోసం చేస్తున్న వ్యవహారాలను ప్రస్తుత సర్పంచ్ సమర్థవంతంగా అడ్డుకున్నారు. ప్రజాధనాన్ని దోచుకునే శక్తులకు అడ్డుకట్ట వేయడంతో ఉపాధి కోల్పోయిన సదరు వ్యక్తులు, కొందరు కంట్రిబ్యూటర్లతో చేతులు కలిపి సర్పంచ్ ప్రతిష్టను దిగజార్చేందుకు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని క్షేత్రస్థాయి పరిశీలనలో స్పష్టమవుతోంది.

**2016 నాటి వెంచర్‌ను తెరపైకి:**


2016లో అప్పటి గ్రామ పంచాయతీ నిబంధనలు, అనుమతులతో ఏర్పాటైన ఒక వెంచర్ అంశాన్ని ఇప్పుడు తెరపైకి తెచ్చి, దానికి ప్రస్తుత సర్పంచ్‌కు ముడిపెట్టడం కేవలం రాజకీయ కక్షసాధింపు చర్యేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సదరు వెంచర్లకు సంబంధించిన మౌలిక సదుపాయాలు, నిబంధనలపై కనీస అవగాహన కూడా లేకుండా అసత్య ప్రసారం చేయడం సదరు కంట్రిబ్యూటర్ల అవగాహన రాహిత్యాన్ని, పక్షపాత వైఖరిని ఎత్తిచూపుతోంది.

**మానవతా దృక్పథంపైనా దాడి:**

ఒకపక్క సర్పంచ్ తన ఉదార స్వభావంతో ఆపదలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకుంటూ, వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందిస్తూ గ్రామాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తుంటే, ఆ మానవతా దృక్పథంలో కూడా తప్పులు వెతకడం సదరు దుష్ప్రచారకుల వికృత మనస్తత్వానికి అద్దం పడుతోందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల మద్దతు:**

నిజాయితీగా, నిస్వార్థంగా సేవలందిస్తున్న ప్రజా ప్రతినిధిపై ఇలాంటి నిందలు వేయడం సమాజానికి తప్పుడు సంకేతాలు పంపుతుందని, ఇలాంటి కుట్రలను గ్రామ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మరని మండల స్థాయి నాయకులు, గ్రామ పెద్దలు స్పష్టం చేశారు. సర్పంచ్‌కు పూర్తి మద్దతుగా నిలుస్తూ ఈ తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు.






## కల్లు గీత వృత్తిని కాపాడాలి

**కనగల్లు మే 24 (జనంసాక్షి)**

రాష్ట్ర ప్రభుత్వం క ల్లు గీత వృత్తిని కాపాడడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు కోరారు. డిమాండ్ చేశారు డిమాండ్ చేశారు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పకృతి పానీయాలుగా భావించే కల్లు ప్రజల ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కారమని ఈ వృత్తిపై ఆధారపడి జీవనోపాధి గడుపుతున్న గీతా కార్మికులకు ప్రభుత్వం అవసరమైన చోట తాటివనాలు, నీరా కెఫూ, స్టాళ్లను ఏర్పాటు చేయాలని జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. గీతా కార్మికులకు సాంకేతికంగా సేఫ్టీ మోకులు ప్రతి ఒక్కరికి అందజేయాలన్న రు. 50 సంవత్సరాలు పైబడిన అర్హత కలిగిన ప్రతి గీత కార్మికునికి ఆసరా పింఛన్లు ఇవ్వాలని తెలిపారు. ప్రతి నియోజకవర్గస్థాయిలో కళ్ళు డిపోలకు అనుమతి ఇచ్చి ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న, ఉపాధ్యక్షులు పుల్లయ్య మండల అధ్యక్షులు సూరి గల యాదయ్య పరమేష్ గుండు శ్రీనివాస్, నవీన్, సత్తయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వద్ద లారీని ఢీకొన్న ప్రైవేట్ బస్సు!

**కోదాడ,( జనంసాక్షి):**

కోదాడ పట్టణ జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కాకినాడ నుండి హైదరాబాద్ వైళ్తున్న యోలా ప్రైవేట్ ట్రావెల్స్ బస్ ముందు వెళ్తున్న లారీని వెనుక నుండి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పలువురు ప్రయాణికులకు గాయాలయ్యాయి, బస్సులో 36 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ఘటనలో ఆరుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. బస్సు డ్రైవర్ నిద్రమత్తె ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. లారీని బలంగా ఢీకొట్టడంతో బస్సు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సదాశివపేటను మింగేసిన వెంచర్.. చరిత్రపై జేసీబీల దాడి!

○సర్వే నెం 80లో గ్రామ బురుజు, దేవాలయాల స్థలాలు కబ్జా.. ఊరి రోడ్లు మూసేసి రియల్ దందా

○హెచ్ఎండీఏ నిబంధనలకు పాతర.. అనుమతులు లేకుండానే అభివృద్ధి పనులు షురూ

**మర్రిగూడ, మే 24 (జనంసాక్షి)**

నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం తమ్మడపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 80లో వందేళ్ల చరిత్ర గల సదాశివపేట గ్రామం అక్రమ వెంచర్ కబంధహస్తాల్లో చిక్కుకుని కనుమరుగవుతోంది. హెచ్ఎండీఏ అధికారుల నిర్లక్ష్యంతో గ్రామకంఠం, దేవాలయాల స్థలాలు ప్లాట్లుగా మారిపోతున్నాయి.

సదాశివపేట గ్రామానికి సాక్ష్యంగా నిలిచిన పురాతన రాతి బురుజును ఆనుకుని వెంచర్ ప్రహరీ గోడ వెలిసింది. వందేళ్ల చరిత్రను సిమెంట్ గోడలతో మూసేస్తున్నారు. ఊరి నడిబొడ్డున ఉన్న సర్వే నెం 80కు అనుసంధానంగా ఉన్న కాలనీ రోడ్లను మట్టితో కప్పేసి వెంచర్ కోసం చదును చేశారు. చెట్టు చుట్టూ ఉన్న సిమెంట్ కట్టడమే బాలమ్మ–మైసమ్మ దేవాలయ ప్రదేశమని స్థానికులు చెబుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే జేసీబీ లు, ట్రాక్టర్లతో భారీ గుంతలు తవ్వి మట్టిని తరలిస్తున్నారు. రోజంతా యంత్రాలతో భూమిని చదును చేస్తున్నారు.

హెచ్ఎండీఏ లేఅవుట్ అప్రూవల్, గ్రామ పంచాయతీ ఎన్ఓసీ లేకుండానే వెంచర్ వెలిసింది. గ్రామస్తులు పూజించే బాలమ్మ, మైసమ్మ దేవాలయాల స్థలాలను సైతం ఆక్రమించి ప్లాట్లుగా మార్చేశారు. ఊరి మధ్యలో ఉన్న పబ్లిక్ రోడ్లను మూసివేయడంతో కాలనీవాసులు, అత్యవసర వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రెవెన్యూ రికార్డుల ప్రకారం గ్రామకంఠం, ప్రభుత్వ భూమి ఉన్న సర్వే నెం 80ని ప్రైవేట్ భూమిగా మార్చి రికార్డులు తారుమారు చేశారనే ఆరోపణలున్నాయి.

"మా తాతముత్తాతలు బతికిన ఊరు సదాశివపేట. ఆ బురుజు, ఆ గుళ్లు మా చరిత్రకు సాక్ష్యం. ఇప్పుడు అన్నీ జేసీబీ తో తవ్వేస్తున్నారు. మా రోడ్లు మూసేశారు. కలెక్టర్‌కు, హెచ్ఎండీఏకు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదు. డబ్బున్నోళ్లకు ఒక న్యాయం, మాకొక న్యాయమా?" అని తమ్మడపల్లి గ్రామస్తులు కన్నీటిపర్యంత మయ్యారు.

సదాశివపేట కబ్జాపై జిల్లా కలెక్టర్, హెచ్ఎండీఏ కమిషనర్, విజిలెన్స్ అధికారులు వెంటనే స్పందించాలని, అక్రమ వెంచర్‌ను నిలిపివేయాలని, సర్వే నెం 80లో గ్రామకంఠం, బురుజు, దేవాలయాల స్థలాలను గుర్తించి సరిహద్దులు ఏర్పాటు చేయాలని, మూసివేసిన రోడ్లను తెరిపించాలని, బాధ్యులైన రియల్టర్లు, సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.






# జూనియర్ న్యాయవాదులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి

## ఎంఎల్ఎ కూనంనేనిని కలిసి విన్నవించిన న్యాయవాదులు

**ఖమ్మం కార్పొరేషన్, మే 24( జనంసాక్షి)**
జూనియర్ న్యాయవాదులకు కూడా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరుతూ ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ కమిటీ బాధ్యులు, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) బాధ్యులు కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని -సాంబశివరావుకు విన్నవించారు. ఆదివారం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ కమిటీ అధ్యక్షులు దిలీప్ చౌదరి తాళ్లూరి, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) జిల్లా కోశాధికారి కొలికొండ శరత్బాబు తదితరులు ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు -36వేల మంది న్యాయవాదులు ఉన్నప్పటికీ తాజాగా న్యాయవాదుల సంక్షేమ ట్రస్టు విడుదల చేసిన నోటిఫికేషన్లో కేవలం 20వేల మంది -న్యాయవాదులకు మాత్రమే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించినట్లు ప్రకటించారని తెలిపారు. 2019 నుంచి ఇప్పటి వరకు బార్ కౌన్సిల్లో -నమోదు చేసుకున్న న్యాయవాదుల్లో సుమారు 15వేల మంది 35 సంవత్సరాల లోపు యువ న్యాయవాదులేనన్నారు. కెరీర్ ప్రారంభ దశలో ఉన్న వీరు అనేక ఆర్థిక వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారని ఇన్సూరెన్స్ సౌకర్యం లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. యువ న్యాయవాదులకు కూడా ఇన్సూరెన్స్ వర్తింపజేస్తే వారి కుటుంబాలకు రెండు



లక్షల ఇన్సూరెన్స్తో పాటు ప్రమాదవశాత్తు మరణించిన సమయంలో రూ.10లక్షల ఆర్థిక సాయం అందుతుందన్నారు. గత ప్రభుత్వం ప్రకటించిన రూ.100 కోట్లతో మరో రూ.100 కోట్లను న్యాయవాదుల సంక్షేమం కోసం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రకటించినప్పటికీ ఇప్పటి వరకు ఆ నిధులు -విడుదల కాలేదన్నారు. న్యాయవాదుల సంక్షేమ చట్ట బిల్లుపై ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావుతో పాటు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాత్రమే స్పందించారన్నారు. బిల్లు రూపకల్పన సమయంలో చాప్టర్ 2లో కార్పస్ ఫండ్ పొందుపర్చిన చట్టం రూపుదాల్చే సమయానికి ఆ చాప్టర్ను పూర్తిగా తొలగించారన్నారు. గతంలో న్యాయవాదుల సంక్షేమం కోసం కేటాయించిన రూ.100 కోట్లతో పాటు ముఖ్యమంత్రి ప్రకటించిన మరో రూ.100 కోట్లను విడుదల చేసి, దానిపై వచ్చే వడ్డీని కూడా వెంటనే అందుబాటులోకి తీసుకువస్తే మిగిలిన 15,500 మంది -న్యాయవాదులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించవచ్చునని ఎంఎల్ఎ కూనంనేనికి విన్నవించారు.జూనియర్ న్యాయవాదుల ఇన్సూరెన్స్ సమస్యతో పాటు న్యాయవాదుల సంక్షేమం కోసం కేటాయించిన రూ.100 కోట్ల అంశంపై త్వరలో ముఖ్యమంత్రిని కలిసి చర్చిస్తానని ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు తెలిపారు. న్యాయవాదుల సంక్షేమ చట్టం సందర్భంగా ఈ అంశాన్ని అసెంబ్లీలో కూడా ప్రస్తావించానని, కార్పస్ ఫండ్ విషయాన్ని మరో సారి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) నగర కార్యదర్శి ముమ్మడి సతీష్, కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




# ఎస్ ఐ ఆర్ అవగాహన సదస్సు

**ఖమ్మం, మే 24 (జనంసాక్షి)**
జాతీయ ఎన్నికల కమిషన్ ఆదేశాలతో తెలంగాణ రాష్ట్రంలో జూన్ 25 నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం కానుందని ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఓటును కాపాడుకోవాలని నాగరిక వికాస్ కేంద్ర రాష్ట్ర సమన్వయకర్త మహమ్మద్ జునేద్ పిలుపునిచ్చారు. ఈరోజు స్థానిక జమాతే ఇస్లామి కార్యాలయంలో నాగరికత వికాస్ కేంద్ర ఖమ్మం యూనిట్ అధ్యక్షులు మోహమ్మద్ ముజీబ్ అధ్యక్షతన జరిగిన ఎస్ ఐ ఆర్ అవగాహన సదస్సులు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎస్సై ఆర్ ప్రక్రియలో తమ ఏరియా బిఎల్ఓ తో సంప్రదించి చేసుకొని ఓటు హక్కును కాపాడుకోవాలని కోరారు. మరొక అతిథిగా విచ్చేసిన హైదరాబాద్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ అబ్దుల్ ఖాలిక్ మాట్లాడుతూ 2002 ఓటర్ లిస్టులో తమ పేరుని గుర్తించి ప్రస్తుత ఓటర్ ఐడి తో బిఎల్ఓ వద్ద ప్రీమ్యాపింగ్ చేసుకొని తమ కుటుంబ సభ్యుల ఓట్లను చేర్చుకోవాలని తెలియజేశారు. ఈ ప్రక్రియ సజావుగా కొనసాగడానికి విద్యావేత్తలు మేధావులు తగిన శ్రద్ధ తీసుకొని ఏ ఒక్క ఓటు డిలీట్ కాకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఖాసిం జమాతే ఇస్లామి హింద్ బాధ్యులు మొహమ్మద్ ఇంతియాజ్, మహమ్మద్ యూసఫ్ షరీఫ్, సమి, ఇలియాజ్, అబ్దుల్ రజాక్ పట్టణంలోని యువకులు విద్యావంతులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ అండర్-11 విభాగంలో డబుల్ విక్టరీ సాధించిన అన్షు శ్రేయన్

**నల్లగొండ ప్రతినిధి,మే 24,(జనం సాక్షి):**
నల్లగొండ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడలోని క్లియో స్పోర్ట్స్ అకాడమిలో నిర్వహించిన జిల్లా స్థాయి






బ్యాడ్మింటన్ పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ పోటీల్లో అండర్-11 కేటగిరిలో నల్లగొండకు చెందిన బాలుడు క్రీడాకారుడు బొంగు అన్షు శ్రేయన్ అద్భుత ప్రతిభ కనబరిచి సింగిల్స్ మరియు డబుల్స్ విభాగాల్లో విజేతగా నిలిచి డబుల్ టైటిల్ను కైవసం చేసుకున్నాడు.తన చురుకైన ఆటతీరు, వేగవంతమైన షాట్లు, అద్భుత సమన్వయంతో ప్రత్యర్థులను మట్టికరిపించిన అన్షు శ్రేయన్ అందరి ప్రశంసలు అందుకున్నాడు. చిన్న వయసులోనే జిల్లా స్థాయిలో రెండు విభాగాల్లో విజేతగా నిలవడం విశేషంగా మారింది.నల్లగొండ పట్టణంలోని పెద్దబండ ప్రాంతానికి చెందిన కైరాలి ప్రైవేట్ పాఠశాలలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నాడు.చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ ముందుకు సాగుతున్న అతడిపై తల్లిదండ్రులు, కోచ్లు, పాఠశాల ఉపాధ్యాయులు గర్వం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు క్రీడాభిమానులు, స్థానిక ప్రముఖులు, స్నేహితులు అన్షు శ్రేయన్కు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# పినపాక మండలం పాండురంగాపురంలో అగ్ని ప్రమాదం

పినపాక, మే24(జనం సాక్షి):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పాండురంగాపురం గ్రామంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుని రెండు ఇళ్లు దగ్ధమయ్యాయి. అయితే ఈ ఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి తెలిపారు.పొలాల్లో నిప్పులు పెట్టడం, అలాగే వీస్తున్న ఈదురుగాలుల కారణంగా మంటలు వ్యాపించి ఈ ప్రమాదం జరిగినట్లు ఆయన వెల్లడించారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ పంట పొలాల్లో నిప్పు పెట్టకూడదని తహసీల్దార్ సూచించారు. ఎస్సై సురేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, సర్పంచ్ ఈసం భవతి, అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.



# మైనర్ల డ్రైవింగ్ చట్ట రీత్యా నేరం: ఎస్ఐ సైదిరెడ్డి

**నేరేడుచర్ల (జనంసాక్షి)**
మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు కారకులు కావద్దని మైనర్ డ్రైవింగ్ చట్ట రీత్యా నేరమని ఎస్ఐ సైదిరెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా ఎస్పీ సూచన మేరకు ఆదివారం నేరేడుచర్ల పట్టణంలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేపట్టి, వాహనాలు తనిఖీ చేసి మైనర్ డ్రైవింగ్ చేస్తున్న 14 వాహనాలను కనుగొని, వారి తల్లిదండ్రులను పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వడం నేరమని తల్లిదండ్రులు గ్రహించాలని మైనర్లు వాహనం నడిపి ప్రమాదాలు జరిగితే వారితో పాటు తల్లిదండ్రులు కూడా బ్యాధులేనని హెచ్చరించారు.

# ప్రభాకర్ కుటుంబానికి రూ. 2.14 లక్షల ఆర్థిక సాయం

**మాడుగులపల్లి, మే 24( జనంసాక్షి):**
అనారోగ్యంతో అకాల మరణం చెందిన నిమ్మల ప్రభాకర్ కుటుంబాన్ని ఆదుకునేందుకు తోపుచర్ల గ్రామస్థులు, స్నేహితులు పెద్ద మనసుతో ముందుకొచ్చారు మాడుగులపల్లి మండల పరిధిలోని తోపుచర్ల గ్రామానికి చెందిన ప్రభాకర్ ఇటీవల మృతి చెందడంతో అతని పిల్లలు, కుటుంబం దిక్కు తోచని స్థితిలోకి వెళ్ళింది విషయం తెలుసుకున్న గ్రామస్థులు, ప్రభాకర్ స్నేహితులు



స్వచ్ఛందంగా స్పందించి మొత్తం రూ. 2,14,000 ఆర్థిక సహాయాన్ని సేకరించి ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు గ్రామస్థులు రూ. 1,57,500 సేకరించగా, ప్రభాకర్ పదో తరగతి స్నేహితులు రూ. 37,000, ఇటుక బట్టీల యజమానులు రూ. 13,500, గ్రామ యాదవ కులస్థులు రూ. 6,000 చొప్పున ఈ సాయాన్ని అందించారు ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రభాకర్ కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నన్నబోయిన పార్వతమ్మ రమేష్, ఉపసర్పంచ్ వల్లెపు నరేష్, మాజీ సర్పంచ్ మంగ యాదయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బొప్పని నాగేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామరాజు, యూత్ లీడర్ రాచూరి అంజి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు నన్నేబోయిన లింగయ్య, పాంపాటి అంజి, సతీష్, జోజి, రాచూరి యాదయ్య, నారాయణరెడ్డి, నాగిల్ల లింగయ్య, బొప్పని నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు వ్యక్తి మృతి

**రాజాపేట, మే 24 (జనంసాక్షి):**



వడదెబ్బకు గురై రాజాపేట మండలం బొందుగుల గ్రామానికి చెందిన కూలి గోపగాని శ్రీధర్ (38) ఆదివారం మృతి చెందాడు. కూలి పనికివెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో అకస్మాత్తుగా స్పృహ కోల్పోవడంతో చికిత్స నిమిత్తం భువనగిరి ఆసుపత్రికి తరలించగా శ్రీధర్ మరణించినట్లు సర్పంచి పయ్యావుల ఎల్లయ్య తెలిపారు.